ప్రజాశక్తి

సోమవారం 24 ఏప్రిల్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో పోటెత్తిన జనం

తీరంలో పోటెత్తిన జనం

7లో



మాట్లాడుతున్న జాలా అంజయ్య

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి

సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య 2లో

యర్రగొండపాలెంలో రాజకీయ కాక

- వైసిపి, టిడిపి నేతలు పోటా పోటీగా పోలీసులకు ఫిర్యాదులు
- ఘటనపై రాష్ట్రస్థాయిలో చర్చ
- భయాందోళనలో ఇరుపార్టీల కార్యకర్తలు
- నోరు మెదపని ప్రజా ప్రతినిధులు



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు (ఫైల్)

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలు రాజకీయ కాకను పెంచుతున్నాయి. చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన రాళ్లదాడి, నిరసన ఘటనల అనంతరం రాజకీయం మరింత వేడెక్కింది. నియోజకవర్గంలో రాజకీయంగా ఇరువర్గాల మధ్య పరిస్థితి వివాదాస్పదంగానే మారింది. పోలీసులు ఇరు వర్గాల ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఘటనల్లో ఎవరెవరు పాల్గొన్నారనే విషయంలో లోతైన విచారణ చేపడుతున్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ పోలీసు ఉన్నతాధి కారులకు ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయనే చర్చ సాగుతోంది. రాజకీ యంగా ఎవరి వ్యూహాలు వాళ్లు అమలు చేశారు. అయితే ఈ వ్యూహంలో మంత్రి ఆదిమూలపు సురేష్ ఒంటరిగా మారారు. జిల్లాలో ఆపార్టీ నేతలనుంచి ఆయనకు మద్దతు కనిపించడం లేదు. సీనియర్ నేత బాలినేని ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసినా వైపాలెం వ్యవహారం గురించి కనీసం ప్రస్తావించలేదు. ఈ ఘటనలపై వైపాలెం నియోజకవర్గంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు భయాందోళన చెందు తున్నారు. అనవసరంగా ఆరోజు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నామంటూ ఆవేదన చెందుతున్నారు.



చొక్కా విప్పి నిరసన తెలుపుతున్న మంత్రి సురేష్ (ఫైల్)

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న గిద్దలూరు, 20న మార్కాపురంలో పర్యటించారు. ఆ రెండు సభలు విజయవంతం అయ్యాయి. 21న చంద్రబాబు నాయుడు యర్రగొండపాలెం 2లో

మైత్రీ మూవీస్‌తో సంబంధం లేదు

- అటవీభూములు ఆక్రమించామనడం అబద్ధం
- జనసేన పార్టీ కార్పొరేటర్‌పై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలి
- ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సినీ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఒంగోలులోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైత్రీ మూవీస్‌లో తన వియ్యంకుడి ద్వారా తాను పెట్టుబడులు పెట్టానని వైజాగ్‌కు చెందిన జనసేన పార్టీ కార్పొరేటర్ మూర్తి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు వైజాగ్‌లో అటవీ భూములు ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేయించానని చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అబద్ధమని చెప్పారు. మైత్రీ మూవీస్ సంస్థ నిర్వాహకులు ఎవరో కూడా తనకు తెలియదని స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మైత్రీ మూవీస్ నిర్వాహకుల గురించి బాగా తెలుసని తెలిపారు. ఆసంస్థతో తనకు సం బంధాలు ఉన్నాయో..?లేవో..? ఆయన విచారణ చేసుకోవాలని కోరారు. తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే తన ఆస్తి, తన వియ్యంకుడి ఆస్తి రాసిస్తానని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఆరోపణలు రుజువు చేయలేకపోతే జనసేన పార్టీ కార్పొరేటర్‌పై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాని కోరారు. వైజాగ్‌లో అటవీ భూములు ఆక్రమించామని, రిజిస్ట్రేషన్ చేయించామని చెబుతున్నారని, అటవీ భూములు ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేస్తారా..? అని ఆయన ప్రశ్నించారు. 2003లో తన వియ్యంకుడు వైజాగ్‌లో భూములు కొని వ్యాపారం మొదలు పెడితే 2019లో తాను మంత్రిని అయ్యానని గుర్తు చేశారు. ఒంగోలులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కొన్న భూములు కూడా 2002లో కొనుగోలు చేశారని చెప్పారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడా అధికార దుర్వినియోగానికి పాల్పడింది లేదన్నారు. పని గట్టుకొని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో మంది వ్యాపారాలు చేస్తున్నారని, వారందరని పక్కన పెట్టి తన వియ్యంకుడిని బూచిగా చూపి తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైత్రీ మూవీస్‌పై ఇన్‌కం ట్యాక్స్ అధికారులు దాడులు చేస్తున్నారు కాబట్టి, తన మీద కూడా దాడులు చేయాలనే ఉద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని వివరించారు. తనపై దాడులు చేసినా తనవద్ద ఆస్తులేమి 2లో

'మెప్మా'లో అక్రమాలు

- పొదుపు రుణాల్లో కోట్లాది రూపాయల అవినీతి
- చోద్యం చూసున్న అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మహిళలు తమ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచుకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న పొదుపు రుణాలు కొందరి స్వార్థం కారణంగా పక్కదారి పడుతున్నాయి. కోట్లాది రూపాయల మేర అవినీతి జరగుతున్నా ఎలాంటి చర్యలూ ఉండటం లేదు. అవినీతి ఘటనలు వెలుగు చూసిన సందర్భాల్లో విచారణ జరుపుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అవినీతి, అక్రమాలు తరచూ చోటు చేసు కుంటున్నాయి.

బాపట్ల జిల్లా పరిధిలోని పురపాలక సంఘాల్లోని మెప్మా విభాగంపై వరుసగా ఆరోపణలు వస్తున్నాయి. వీటికి వీటికి అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు ఉండటం లేదు. మెప్మా విభాగంలోని రీసోర్సు పర్సను (ఆర్‌పిలు) కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సిఒలు) బ్యాంకు ఉద్యోగుల సహకారంతో ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

పొదుపు రుణాల్లో అవకవతకలు ఇలా...

ఆర్‌పిలు, సిఒలు పొదుపు గ్రూపుల్లోని సభ్యులుగా కొంతమంది మహిళలను డమ్మీలుగా పెడుతున్నారు. తమ కోసమే డమ్మీ గ్రూపులను సృష్టిస్తున్నారు. నకిలీ ఆధార్‌లు పెట్టి ఆన్‌లైన్ చేయకుండా బ్యాంకుల నుంచి రుణం పొందుతున్నారు. పట్టణంలో ఒక వార్డు గ్రూప్ సభ్యులు ఒకచోట వారై ఉండాలి. కానీ వేరువేరు ప్రదేశాల్లో ఉన్న వారిని వేరే ఊరిలో ఉండే వారిని కూడా పెట్టి గ్రూప్‌లు చేస్తూ అక్రమంగా బ్యాంక్ రుణాలు పొందు తున్నారు. బ్యాంకు నుంచి రుణం పొందిన తర్వాత కొంతకాలం గ్రూప్ సభ్యులు, డబ్బులు పంచుకున్న వారు సక్రమంగా రుణం చెల్లిస్తారు. ఆ తర్వాత రుణ వాయిదాలు కట్టరు. గ్రూపు సభ్యుల్లో గొడవలు అని, సభ్యులు లేరు వేరే ఊరు వెళ్లిపోయారని ఏదో కారణాలు చూపించి కాలం నెట్టుకొస్తారు. చివరికి బ్యాంకు వారిచేత వన్ టైం సెటిల్మెంట్‌కు ఒప్పించి కొద్ది మొత్తం చెల్లించడం లేదా గ్రూపు రద్దు అని చెప్పి మరో బ్యాంక్‌లో అదే గ్రూపు పేర్లతో కొత్తగా రుణం పొందుతున్నారు. చీరాల, రేపల్లె పురపాలక సంఘాల పరిధిలో ఒక్కోక్క మెప్మా విభాగం సుమారు 200 చొప్పున డమ్మీ 2లో

యర్రగొండపాలెంలో రాజకీయ కాక

(మొదటి పేజీ తరువాయి)

పర్యటన ఉద్రిక్తత నడుమ సాగింది. యర్రగొండపాలెంలో ఆయన పర్యటనను ప్రారంభించక ముందే మంత్రి ఆదిమూలపు సురేష్ టిడిపి హయాంలో జిల్లాలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రస్తుతం జిల్లాలో ఏ విధంగా పర్యటిస్తున్నారని విమర్శించారు. లోకేష్, చంద్రబాబునాయుడు దళితులను చులకనగా మాట్లాడారని, చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు, లోకేష్ దళితులను ఎప్పుడు అవమానించారు? ఎక్కడ దళితులను కించపరుచుతూ వ్యాఖ్యానించారనే విషయంపై స్పష్టత లేదు. కేవలం చంద్రబాబును అడ్డుకోవడమే ఎజండాగా కనిపించిందంటున్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే మంత్రి సురేష్ నేతృత్వంలో వైసిపి శ్రేణులు నల్లజెండాలు, ఫ్లకార్డులు, నల్ల బెలూన్లు, నల్ల చొక్కాలతో నిరసన తెలిపారు. చంద్రబాబు కాన్వాయ్ మంత్రి సురేష్ గెస్ట్‌హౌస్ సమీపానికి వస్తున్న క్రమంలో ఒక్కసారిగా వైసిపి శ్రేణులు చంద్రబాబు గో బ్యాక్ అని నినాదాలు చేశారు. వెంటనే టిడిపి శ్రేణులు చంద్రబాబు జిందాబాద్ అని నినదించారు. ఇరువర్గాల మధ్య నినాదాలు హోరెత్తడంతో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. చంద్రబాబు రాకముందే మంత్రి సురేష్ సైతం తన చొక్కా విప్పి తన ఇంటి మీదికే దాడికి వస్తారా? అంటూ కొంతసేపు హల్‌చల్ చేశారు. అనంతరం చోటు చేసుకున్న రాళ్లదాడిలో వైసిపి కార్యకర్తలకు, టిడిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. ఎన్‌ఎస్‌జి కమాండెంట్ సంతోష్ కుమార్ తలకు మూడుకుట్లు పడ్డాయి. అయినప్పటికీ యర్రగొండపాలెంలో చంద్రబాబు బహిరంగ సభ కొనసాగడం విశేషం. చంద్రబాబు నాయుడు గిద్దలూరు, మార్కాపురంలో ఎక్కువగా ప్రభుత్వం విధానాలపైనా, సిఎం జగన్‌పైనే ఎక్కువగా మాత్రమే విమర్శలు చేశారు. యర్రగొండపాలెంలో మాత్రం మంత్రిపై ఘాట్ విమర్శలు చేశారు. మూలాలు లేని ఆదిమూలపు సురేష్ అంటూ వ్యాఖ్యానించారు. కుప్పిగంతులు వేయవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో జరిగిన దళితులపై దాడుల పట్ల ఏనాడు స్పందించలేదన్నారు. మంత్రి సురేష్ తన అనుచరులతో నియోజకవర్గంలో భూ ఆక్రమణలకు పాల్పడ్డారని విమర్శించారు. చంద్రబాబు విమర్శలతో పాలకపక్షం ఆత్మసంరక్షణలో పడింది. మరుసటి రోజున మంత్రి సురేష్ స్పందిస్తూ తెలుగుదేశం నేతలే తమపై రాళ్లురువ్వారని ఆరోపించారు. వీడియోలను విడుదల చేశారు.ఇక ఈఘటనలపై పిర్యాదులు చేసుకుంటున్నారు. పోలీసులు ఆచితూచి కేసులు నమోదు చేస్తున్నారు.

మూడు కేసుల నమోదుతో ఉత్కంఠ..

చంద్రబాబు పర్యటన సందర్భంగా రాళ్లు రువ్వుకోవడంతో గాయపడిన వైసిపి కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిడిపి కార్యకర్తలపై, టిడిపి కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైసిపి కార్యకర్తలపై రెండు కేసులు నమోదు చేశారు. సభకు ఒకచోట అనుమతి తీసుకొని మరోచోట నిర్వహించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారంటూ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేశారు. కేసుల విషయంలో మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ కిశోర్ కుమార్ మాట్లాడుతూ దర్యాప్తు అనంతరం ఎంతమంది దోషులు ఉన్నారో వారందరినీ కేసుల్లో ముద్దాయిలుగా చేరుస్తామన్నారు. ఈ పాటికే పలువురిని గుర్తించామన్నారు.

భూ ఆక్రమణలకు పాల్పడినట్లు నిరూపించాలి..

తాను భూ ఆక్రమణలకు పాల్పడినట్లు చంద్రబాబు నిరూపించాలని మంత్రి సురేష్ డిమాండ్ చేశారు. మరుసటి రోజునే మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసి తాను దళితుడిని కాబట్టే చంద్రబాబు తనపై నిప్పులు చెరిగారని, అగ్రకులస్తులైతే మాట్లాడే వారు కాదని చెప్పారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే చంద్రబాబే రెచ్చగొట్టి కార్యకర్తలను ఉసిగొల్పి దాడి చేయించారని చెప్పారు.

ఎరిక్షన్‌బాబుకు కలిసొచ్చిన అదృష్టం..

చంద్రబాబు పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలు టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబుకు కలిసొచ్చాయి. గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించినప్పటికీ ఆ రెండు చోట్ల అభ్యర్థులను ప్రకటించలేదు. యర్రగొండపాలెంలో మాత్రం తీవ్ర ఉద్రిక్తతల మధ్య సభ జరిగినప్పటికీ టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబే అంటూ చంద్రబాబు ప్రకటించారు. ఇక ఎరిక్షన్‌బాబు కూడా మంత్రి ఆదిమూలపు సురేష్‌పై తీవ్రస్థాయిలోనే అన్ని విషయాల్లో కౌంటర్‌గా స్పందిస్తున్నారు.

'మెప్మా'లో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

పొదుపు గ్రూపులున్నట్లు తెలుస్తుంది. బాపట్ల, అద్దంకి పురపాలక సంఘాల పరిధిలో కూడా 100కు పైగా డమ్మీ పొదుపు గ్రూపులున్నట్లు సమాచారం.

అధికార పార్టీ సభల సమీకరణలో ఆర్‌పిలు, సిఒల సహకారం

అధికార పార్టీ ఏర్పాటు చేసే సభలు జయప్రదం కావాలంటే పొదుపు గ్రూపుల మహిళలు తరలి రావాలి. వారు రాకుంటే మంత్రులు, ముఖ్యమంత్రుల సభలు నిండవు. జనసమీకరణ కోసం అధికార పార్టీ నేతలు ఆర్‌పిలు, సిఒలపై ఆధార పడతారు. ఎన్నికల సమయంలోనే ఓట్ల కోసం కూడా వీరిపైనే నేతలు ఆధారపడుతున్న పరిస్థితి ఉంది.పొదుపు రుణాల్లో జరిగే అవకతవకల్లో కొన్ని చోట్ల కౌన్సిలర్ల పాత్ర కూడా ఉంటుంది. ఈ కారణంగా పొదుపు గ్రూపుల్లో ఆర్‌పిలు, సిఒలు అవినీతికి పాల్పడినా నేతలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ప్రచారం ఉంది.

మైత్రీ మూవీస్‌తో సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

లేవని చెప్పారు. తన తండ్రి సంపాదించి ఇచ్చిన ఆస్తి తప్పా తాను కూడబెట్టింది ఏమీ లేదన్నారు. తాను ఏం సంపాదించినా అది పూర్తిగా ప్రజల కోసమే ఖర్చుచేస్తానని తెలిపారు. వాస్తవానికి మైత్రీ మూవీస్‌లో వాటాలు ఉన్న జిల్లాకు చెందిన వారెవరో అందరికీ తెలుసని చెప్పారు. పెట్టుబడులు పెట్టిన వారిని వదలి, తనపై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ లాగా ఎస్‌సి పట్టాలు ఆక్రమించి రొయ్యల చెరువులు సాగు చేసే మన స్తత్వం తనది కాదని చెప్పారు. ఒంగోలులో వీరసంహారెడ్డి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తాను సహకరించాను కాబట్టి తనకు మైత్రీ మూవీస్‌కు సంబంధం ఉందని ప్రచారం చేస్తున్నారని వివరించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ అనేది ప్రజల ఆనందానికి సంబంధించిన విషయం కాబట్టి తాను సహకరించానని చెప్పారు. పైగా ఆ సినిమా డైరెక్టర్ ఒంగోలు నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అని చెప్పారు. ప్రజలు ఎంటర్‌టైన్ అయ్యే కార్యక్రమానికి సహకరిస్తే తప్పేముందని ప్రశ్నించారు. తనపై కొన్ని పత్రికల్లో తప్పుడు కథనాలు రాస్తున్నారని, కొంతమంది పని గట్టుకొని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. వారిపై పరువు నష్టం దావా వేయనున్నట్లు చెప్పారు. ప్రజల్లో తనకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన వివరించారు. విలేకర్ల సమావేశంలో వైసిపి నాయకులు కఠారి శంకర్, గోలి తిరుపతిరావు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఉప్పుగుండూరులో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ ఆఫీసులో స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మూడో విడత షుగర్, బీపీ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పై వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలు నిర్వహించి, వైద్యులు సూచించిన ప్రకారం ఒక నెలకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ బి రామాంజనేయులు, డాక్టర్ ఆర్ గౌతమి 260 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టార్ ఫౌండేషన్ సెక్రెటరీ ఎస్ తన్మయ్‌రెడ్డి మాట్లాడుతూ, అనేక మంది షుగర్, బీపీ వ్యాధులతో బాధ పడుతూ సకాలంలో తగిన రక్త పరీక్షలు చేయించుకోవడం లేదని, మందులు వాడడం లేదని, ఫలితంగా షుగర్, బీపీల నియంత్రణ కోల్పోయి, అనేక వ్యాధులకు గురై ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారికి, సకాలంలో రక్త పరీక్షలు, ఉచిత మందులు అందజేసే విధంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. విశ్రాంత హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

విభజన హామీలను విస్మరిస్తున్న కేంద్రం

వామపక్షాల ప్రచార భేరిలో నాయకులు

ప్రజాశక్తి-మద్దిపాడు

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కుల విభజన హామీలను విస్మరించిందని మద్దిపాడు మండలం రైతు సంఘ బాధ్యులు కనపర్తి సుబ్బారావు విమర్శించారు. ఆదివారం మద్దిపాడులో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాదంపై ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలకు కరెంట్ బిల్లుల షాకులు కొడుతూ సామాన్య బతుకులను మోడీ ప్రభుత్వం దగా చేస్తోందన్నారు. లౌకిక రాజ్యాన్ని తుంగలో తొక్కి మనువాదాన్ని నెత్తిన పెట్టుకొన్న కేంద్ర ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధాని అంబానీ అదానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని విమర్శించారు. ప్రజల సంపదగా ఉన్న బ్యాంకుల్ని, ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని కార్పొరేట్లకు దారతత్వం చేస్తున్నారని, కార్పొరేట్ కూటమికి ప్రజల ఆస్తులను కట్టబెడుతున్న మతోన్మాద పార్టీలను ప్రజలందరూ ఏకపక్షంగా నిలబడి సాగనంపుదామని పిలుపు నిచ్చారు. పేదలకు బడుగు బలహీన వర్గాలకు అవసరమైనా విద్య వైద్యం అందనంత ఎత్తుకు ఎదిగిపోయిందని, వ్యాపారంగా మారిపోయిందని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీని సైతం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. దళితులు గిరిజన సంక్షేమానికి సామాజిక న్యాయానికి వామపక్ష పార్టీలు పోరాటాలు చేస్తున్నాయని తెలిపారు. కుల విద్వాంసం పెత్తన గారి తనం మనువాదులు అండతో పేట్రేగిపోతున్నారన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా మన దేశం మతోన్మాద మంటల్లో కాలిపోతుంది అన్నారు. 75 సంవత్సరాల క్రితం రూపొందించుకున్న రాజ్యాంగం సైతం కేంద్ర ప్రభుత్వానికి కంటగింపుగా మారిందన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం లౌకికతత్వం సామాజిక న్యాయం అంటే గొప్ప విలువలను ప్రభావితం చేస్తూ పోరాటాలు చేస్తున్న ఫెడరలిజం రూపంలో రాజ్యాంగంలో నిలదీరాని భాగమైందని తెలిపారు. కౌలు రైతుల్ని గుర్తించడం తోపాటు వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తుంది కమ్యూనిస్టు పార్టీలేనని పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఎం సంయుక్తంగా మతోన్మాద పార్టీపై పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో వినోత్తనమైన మార్పులు తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం హామీలు నీటి మూటలు అయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని దుయ్యబట్టారు. ఐద్వా నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాల్సిన వైసిపి ప్రభుత్వం, కేంద్రానికి బానిసలా మారి నోరెత్తడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం ఉబ్బా వెంకటేశ్వర్లు, కాకుమాను సుబ్బారావు, సిపిఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ఈ ప్రాంత విద్యార్థులను విద్యారంగంలో ముందుంచాలనే ఆలోచనతో పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని గంగవరంలో శనివారం రాత్రి జరిగిన హనుమంతరావు హై స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమంతరావు హైస్కూల్ విద్యార్థులు మండల జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ ట్రిపుల్ ఐటి ప్రతిభ అవార్డులు సాధించడం అభినందనీయం అన్నారు. మరో ముఖ్య అతిథి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తాను నివసిస్తున్న ప్రాంత పరిసరాల గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ హనుమంతరావు అభినందనీయులని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ఈ ప్రాంత పిల్లల తల్లిదండ్రులకు వరం లాంటిదని అన్నారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ బొడ్డు హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం 10వ తరగతిలో అత్యంత మార్కులు సాధించిన విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ నాయకులు బైపనేని హనుమంతరావు, ఏవి సుబ్బారావు, కే మాధవరావు, రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచి టి వెంకటరెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

'108' సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బాపట్ల: అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడంలో కీలకపాత్ర పోషించే 108 సిబ్బంది సమస్యలు యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ డిమాండ్ చేశారు. ఆదివారం బాపట్ల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన 108 ఎంప్లాయీస్ యూనియన్ బాపట్ల జిల్లా మహాసభ టిటిఎస్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో 108 వాహన వ్యవస్థను ప్రారంభించి ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో సైతం వైద్యసేవలు అందించారు. అయితే108 సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు జరగటం లేదన్నారు. 108 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే ప్రతి నెల వేతనాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ పద్ధతి రద్దుచేసి నేరుగా ప్రభుత్వమే 108 సర్వీసులు నడపాలని కోరారు. నూతన జిల్లాల్లో 108 పార్కింగ్ స్థలం, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌కె మస్తాన్‌వలి, నాగరాజు, గీత, కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 108 ఎంప్లాయీస్ యూనియన్ బాపట్ల జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎంపికైంది. అధ్యక్షులుగా ఎం మహేష్, ప్రధాన కార్యదర్శిగా పి హరిబాబు, మరో పదకొండు మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు.

రైతు శ్రేయస్సుతో రాష్ట్రం సుభిక్షం

ధరల స్థిరీకరణలో ఏఎంసిల పాత్ర కీలకం ● బాపట్ల ఎఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి కాకాని

ప్రజాశక్తి-బాపట్ల

రైతు శ్రేయస్సుతోనే రాష్ట్రం సుభిక్షం అనే విధానంతో వ్యవసాయ రంగంలో రైతు నష్టపోకుండా వినియోగదారులపై భారం పడకుండా ధరల స్థిరీకరణకు వ్యవసాయ మార్కెట్ కమిటీలు ప్రధాన భూమిక నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి అన్నారు. ఆదివారం బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతు భరోసా కేంద్రాలు నిర్వహణ, గిడ్డంగుల నిర్మాణం వంటివి చేపట్టి రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు శీతల గిడ్డంగుల నిర్మాణం ఏఎంసీలు నిర్వహణలో చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వ్యవసాయ విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించే దిశగా ప్రభుత్వం యోచిస్తుందన్నారు. వాటికి అవసరమైన విధివిధానాలు రూపకల్పన చేసి మార్కెట్ కమిటీల ద్వారా నిర్వహించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. దేశంలో రాష్ట్రానికే గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ సర్టిఫికెట్ లభించిందన్నారు. అన్నదాతలకు అండగా నిలవాలని రైతు కష్టానికి నష్టం వాటిల్లకుండా ఆరు పంటలకు సంబంధించి ఆహార ఉత్పత్తులను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంద న్నారు. అందులో భాగంగా 20వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింద న్నారు. మరో 20 వేల టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామన్నారు. వ్యవసాయ క్షేత్రంలో రైతు విత్తనం నాటింది మొదలు పంట చేతికి వచ్చేవరకు రైతుకు అవసరమైన అన్ని రకాల ఎరువులు పురుగుమందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు ముంగిటకే చేర్చి రైతులకు మేలు చేసే పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి మెరుగు నాగార్జున మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉన్న బాపట్ల జిల్లాలో రైతులు పండించిన పంటను నేరుగా ఆన్ లైన్ ట్రేడింగ్ ద్వారా అమ్ముకునే వెసులుబాటు ప్రభుత్వం హర్షణీయమన్నారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ రైతులకు అండదండలు అందించాలన్న లక్ష్యంతో 1972లోనే ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీని తమ తండ్రి కోన ప్రభాకర్‌రావు హయాంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తొలుత బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైస్ చైర్మన్ పిన్నిబోయిన ప్రసాద్, కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పోతుల సునీత, మాజీ శాసనసభ్యులు మంతెన అనంత వర్మ, ఆర్డిఓ జి రవీంద్ర, మార్కెటింగ్ శాఖ ఆర్‌జెడి శ్రీనివాసరావు, కర్లపాలెం జడ్పిటిసి సభ్యులు వేణుగోపాలరెడ్డి, బాపట్ల జడ్పిటిసి సభ్యులు ఎస్తేరురాణి, బాపట్ల ఎంపీపీ చన్నపోతుల హరిబాబు, పీవీ పాలెం ఎంపీపీ బాజీ, బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గమిని కృష్ణమూర్తి, చింతలపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దబ్బాయి, మార్కెటింగ్ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండలాల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కాకాని గోవర్ధన్ రెడ్డి బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేస్తున్న డి సీతారామిరెడ్డి



సీసీ రోడ్డున ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కరణం

శిలాఫలకాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కరణం బలరాం, వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌లు అన్నారు. వేటపాలెం మండలం కొత్తపేట పంచాయితీ ప్రసాద నగరంలో తాడివలస దేవరాజు ఇంటి నుంచి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మరియు, కొత్తపేట డిఎస్పి కార్యాలయ సమీపంలో నిర్మించిన సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రసాద్ నగరం గ్రామ ప్రజల దగ్గర అర్జీలను స్వీకరించారు. ప్రసాద్ నగరం పెద్దలు, తాడివలస బ్రదర్స్, కరణం బలరామకృష్ణమూర్తిని, కరణం వెంకటేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాసరావు, డిఈ శేషయ్య, ఎంపీడీవో శర్మ, నేతాజీ సిఐ సోమశేఖర్, కొత్తపేట పంచాయతీ సెక్రెటరీ బడుగు రమేష్, కొత్తపేట మాజీ ప్రెసిడెంట్ చుండూరు వాసు, ఉప్పుగుండూరు రామకృష్ణ శర్మ, యనుముల రాజు, ముసలారెడ్డి, కిషోర్, పోలంకి ఆంద్రేయ, పోలంకి జగన్, యనుముల సరా, శామ్యూల్, చుండూరు యువసేన సభ్యులు, ప్రసాద్ నగరం పెద్దలు మరియు ప్రసాద్ నగరం గ్రామస్తులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు మండలంలోని రాజోలుపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దాసరి రాజారావు తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.910 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



తడిచిన పంట దిగుబడులను రక్షించుకునేందుకు రైతుల యత్నాలు

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట అకాల వర్షంతో దెబ్బతినడంతో రైతన్నలకు కన్నీరే మిగులుతోంది. పంట నూర్పిడి చేసిన మొక్కజొన్న, మిరప కల్లాల్లో ఆరబెట్టగా ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో వడగళ్ల వాన కురవడంతో మొక్కజొన్న, మిరప దిగుబడులు పూర్తిగా తడిసిపోయాయి. మండల పరిధిలో నక్కబొక్కలపాడు, కొనిదెన, కొప్పరపాలెం, మల్లయ్యపాలెం, బల్లికురవ, గుంటుపల్లి, అంబడిపూడి, చెన్నుపల్లి, కొమ్మినేనివారిపాలెం తదితర గ్రామాలలో మిరప, మొక్కజొన్న పైర్లు అధికంగా సాగు చేశారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించి సకాలంలో వర్షాల పడి పంటలు బాగా పండాయి, అధిక దిగుబడులు వస్తాయి అన్న ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. గత నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట పూర్తిగా దెబ్బతింది. ఆదివారం కురిసిన వర్షానికి కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, మిర్చి పూర్తిగా తడిసిపోయాయి.

సంకల్ప బలంతోనే ఏలూరి ప్రజాసేవ

ప్రజాశక్తి-చిన్నగంజాం: ప్రజాసేవ చేయాలనే సంకల్ప బలంతోనే ఎమ్మెల్యే ఏలూరి రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆ సోది సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొద వీరయ్య, ఆజాద్ అన్నారు. ఆదివారం పెద్దగంజాం గ్రామంలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ , నోవా అగ్రీ గ్రూప్, ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి, అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నిరంతరం ఉచితంగా కంటి వైద్య శిబిరాలు, మోకాళ్ళ ఆపరేషన్లు , ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎమ్మెల్యే ఏలూరి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఒక్క పర్చూరు నియోజకవర్గ ప్రజలే కాకుండా ఈ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కొనియాడారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం, సంతమాగులూరు గ్రామాల మధ్య, గుంటూరు, కర్నూలు రహదారిపై అనంతలక్ష్మి హెూటల్ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. వినుకొండ మండలం భారతీపురం గ్రామానికి చెందిన ఉక్కాలపు జాషువా(35) విజయవాడలో బేల్దారి పనులు చేసుకుంటున్నాడు. ప్రతి శనివారం తమ స్వగ్రామమైన భారతీపురం గ్రామానికి మోటార్ సైకిల్‌పై వచ్చి మళ్లీ తిరిగి విజయవాడ వెళుతుంటాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి విజయవాడ నుంచి స్వగ్రామం మోటార్ సైకిల్‌పై వస్తుండగా మిర్చి లోడుతో వినుకొండ వైపు నుంచి గుంటూరు వెళుతున్న మినీ అశోక్ లేలాండ్ లారీ జాషువాను ఢీకొంది. దీంతో జాషువాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనం ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య కెజియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎంవి శివకుమార్ తెలిపారు.



కాలిపోతున్న వెదురు పంట

విద్యుత్ షాక్‌తో వెదురు పంట దగ్ధం

ప్రజాశక్తి-పామూరు

విద్యుత్ షాక్‌కు గురైన వెదురు పంట దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని నుచ్చుపొద రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 68, 69లో గూడూరు వెంకటప్పయ్య 5 సంవత్సరాల క్రితం 6 ఎకరాల భూమిలో వెదురు పంట వేసి వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నాడు. ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 6 ఎకరాల వెదురు పంట పూర్తిగా దగ్ధమైంది. వెంటనే రైతు గూడూరు వెంకటప్పయ్య విఆర్ఓ తిరుపతయ్యకు తెలియపరచగా విఆర్ఓ ఫైర్‌ఇంజన్ వారికి సమాచారం ఇవ్వగా కనిగిరి నుంచి నుచ్చుపొదకు రావడం ఆలస్యం కావడంతో పంట మొత్తం దగ్ధమై బూడిద మిగిలిందని రైతు వెంకటప్పయ్య కన్నీటిపర్యంత మయ్యారు. సుమారు రూ.10 లక్షలు పైగా నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలుగా పొలమే ఆధారం చేసుకుని జీవిస్తున్న రైతుకు అకాల నష్టపరిహారం వాటిల్లింని రైతు వాపోయారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

బైకును ఢీకొన్న కారు.. ఒకరి మృతి

ప్రజాశక్తి-కంభం రూరల్



జంగంగుంట్ల సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కంభం పట్టణానికి చెందిన షేక్ సుభాని (38) తన స్నేహితుడు సుభానితో కలిసి తమ వ్యక్తిగత పని కోసం కంభం నుంచి మార్కాపురం వెళ్తుండగా వారు ఎ పి 39 సి ఎక్స్ 4248 నంబర్ గల కారు కూడా అదే దిశలో వెళుతుండగా, కారు డ్రైవర్ తన కారును అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ మోటార్‌సైకిల్ వెనుక వైపు ఢీకొట్టాడు, ఫలితంగా వారు రోడ్డుపై పడిపోయారు...షేక్ సుభానీ తలపై రక్తగాయాలు అయ్యాయి. వారిని వెంటనే కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. మతుడు సుభాని హీరో షో రూములో మెకానిక్ గా పని చేస్తున్నాడు. అతనికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. వచ్చే నెలలో కూతురికి వివాహం నిశ్చయం అయినట్టు సమాచారం.. సుభాని ఆకస్మిక మరణం తో అతని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. కంభం ఎస్సై వి నాగ మల్లేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో ఉదయం 10.30 గంటలకు ఎంపిపి బండారు అనూష అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ సిహెచ్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని మండల ప్రజా పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కృష్ణ కోరారు.

రోటరీ ఆధ్వర్యంలో గుడ్డ సంచులు పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు సర్పంచ్ పోతిన శ్రీనివాసరావు చేతుల మీదుగా గుడ్డ సంచులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ అధికంగా వాడటం వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, పి చంద్రం, కొల్లా నాగబాబు, కోమటి ఆంజనేయులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో అన్నదాత పరుగులు

ప్రజాశక్తి-పర్చూరు

ఉరుములతో కూడిన వర్షంతో పర్చూరు మండలంలో రైతులు అల్లాడిపోతున్నారు. ఆదివారం ఒక్కసారిగా వాతావరణం మారింది. మిర్చి రైతులను చినుకు కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు తీశారు. పందిళ్లకు కట్టిన వైట్ బర్లీ పొగాకు తాళ్లు అకాల వర్షానికి నష్టాలపాలవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు పరదా పట్టల కోసం పరుగు పెడుతున్నారు. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని అగమ్యగోచర పరిస్థితిలో రైతులు ఉన్నారు. మండలంలోని నూతలపాడు, బోడవాడ, నాగులపాలెం, ఉప్పుటూరు గ్రామాల్లో కూలీల కొరతతో కొంత పొగాకు కూడా అలానే ఉంది. మిరప కాయలు కూడా పూర్తి స్థాయిలో కోతకోయక రైతులు విలవిల్లాడుతున్నారు.


ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న మంత్రి నాగార్జున

భట్టిప్రోలులో 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో ఆదివారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసిన పథకాల గురించి వివరించారు. ప్రతి కుటుంబానికి అందజేసిన మొత్తం నగదు, పొందిన లబ్ధిని కరపత్రం రూపంలో అందించారు. మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, ఎంపిటిసి కె పిచ్చయ్య శాస్త్రి, పద్మావతి, నాయకులు చెన్నయ్య, అరుణ్ శాస్త్రి, బి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

'రామకృష్ణ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రేపల్లె: అభ్యాస అకాడమీ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్ వారు నిర్వహించిన కాలం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభను కనపరిచారని కరస్పాండెంట్ కుర్ర ఆవర్ణ తెలిపారు. ఇందులో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ కు సంబంధించి ఇద్దరు విద్యార్థులు స్టేట్ ఫస్ట్ రాగా స్టేట్ సెకండ్ నలుగురు స్టేట్ థర్డ్ ఇద్దరు విద్యార్థులుకు మెడల్స్ సర్టిఫికెట్స్ జ్ఞాపికతో కూడిన నగదు బహుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కుర్ర ఆవర్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధిస్తారని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుండాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ కుర్ర ఆవర్ణకు జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు.

అడ్రస్ లేని శనగ కొనుగోలు కేంద్రాలు

తూతూమంత్రంగా శనగల కొనుగోళ్లు ● ధర తగ్గటంతో ఆందోళనలో రైతులు ● మొక్కజొన్న కొనుగోళ్ల ఊసే లేదు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తామని రైతులను నమ్మించారు. అనేక ఒడిదుడుకులకు లోనై సాగు చేసిన శనగ పంటను కొనుగోలు చేస్తామని పర్చూరు నియోజకవర్గంలో పర్చూరు, ఇంకొల్లు, జె పంగులూరు మండలాల్లో శనగల కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర శనగలకు రూ.5,335 ప్రకటించారు. అక్కడక్కడ వచ్చి కొనుగోలు చేశారు. ఎప్పుడైతే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందో ప్రైవేటు వ్యాపారులు కూడా రూ.5,000కు కొనుగోలు చేశారు. ప్రారంభించిన కొద్ది రోజులకే కొనుగోలు కేంద్రాలు మూసి వేయటంతో ప్రైవేటు వ్యాపారులు కూడా మార్కెట్‌లో రూ.4,300 నుంచి రూ.4,400 వరకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో క్వింటాకు రూ.500 వరకు రైతు నష్టపోతున్నారు. ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు రైతు నష్టపోతున్నాడు. ప్రభుత్వం శనగలు



నిరంతరం కొనుగోలు చేస్తేనే ఫలితం ఉంటుంది. ఇదిలా ఉండగా మొక్కజొన్న పంట చేతికి వచ్చే నాటికి క్వింటా రూ.2 వేలకు కొనుగోలు చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న రూ.1,750కి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1,960. అయితే మద్దతు ధరకు కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేదు. రైతులకు ఖర్చులు పెరిగి అధిక పెట్టుబడులు పెట్టారు. విత్తనం దగ్గర నుంచి పంట కొనుగోలు వరకు మాదే బాధ్యత అని ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. గ్రామ గ్రామానికి రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. కానీ ఆచరణలో ఇది జరగటం లేదు. మద్దతు ధరకంటే 210 తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. ఎకరానికి రూ.6 వేలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వచ్చే లాభం కానరాని పరిస్థితి. రైతు భరోసా కేంద్రాలను రంగంలోకి దింపి మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేస్తే కానీ మొక్కజొన్న రైతులకు మేలు చేకూరదు. బడ్జెట్‌లో కేటాయించిన ధరల స్థిరీకరణ నిధులు విడుదల చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. ఈ ఏడాది బడ్జెట్‌లో పంట నష్ట పరిహారం కోసం రూ.2,600 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. నేటికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు, తుఫానుకు పంట పంట నష్ట పోయిన రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.


పుస్తకాలను చూపుతున్న యువతీ యువకులు

పుస్తకాలు విజ్ఞాన వెలుగు దివ్వెలు

ప్రజాశక్తి-బాపట్ల

పుస్తకాలు విజ్ఞాన జ్యోతులను వెలిగించి మానవ జీవితాలను ప్రకాశింప చేస్తాయని భావపురి పుస్తక ఉద్యమ సమితి అధ్యక్షులు పిసి సాయిబాబా అన్నారు. ఆదివారం అంతర్జాతీయ పుస్తక దినోత్సవం సందర్భంగా బాపట్ల ఏవివి హైస్కూల్లో భావపురి పుస్తకోద్యమ సమితి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సాయిబాబా మాట్లాడుతూ జీవితమనే నదిని దాటడానికి పుస్తకాలు దారి చూపే రెక్కల నిస్తాయన్నారు. తెలియని లోకాలలో విహరించడానికి మనకు దోహదపడతాయని పేర్కొన్నారు. మానవ మేధో వికాసానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామాన్ని అందిస్తుంది. మనిషిలో సృజనాత్మకతను పెంపొందిస్తుంది. విద్యార్థులచేత తొలుత తప్పనిసరిగా పుస్తకాలు చదువుతామని. 'పుస్తక ప్రతిజ్ఞ'ను చేయించారు. పుస్తక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చిత్రకారుడు జీవి, పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు బ్రహ్మానంద శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కజొన్న పంట దిగుబడులను పరిశీలిస్తున్న సురేష్

రబీ రైతులను ఆదుకోవాలి: కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-భట్టిప్రోలు (కొల్లూరు)

ఈ ఏడాది రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలతో పాటు పసుపు సాగు చెందిన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి అకాల వర్షాలకు గురికాకుండా రాయితీపై టార్పాలిన్ పట్టాలు అందజేయాలని కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా నాయకులు తోడేటి సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లూరు మండలం అనంతవరం, క్రాప, రావికంపాడు, చినపులివర్రు గ్రామాలలో పర్యటించి రైతులు కల్లాలలో ఆరబోసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఓ పక్క పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవటం,మరో ప్రక్క సంభవించిన అకాల వర్షంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని అటు రైతులు, ఇటు కౌలు రైతులు సురేష్ ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలరోజుల క్రితం కురిసిన వర్షానికి డెల్టా ప్రాంతంలో అనేక చోట్ల మొక్కజొన్న దెబ్బతిని దిగుబడులు తీవ్రంగా తగ్గిపోయాయన్నారు. దీనికి తోడు పది రోజుల నుండి వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి రోజుకొరకంగా ధరలో కోత విధిస్తూ రైతులను దోసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. లేకుంటే కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పొలాల్లో ఉన్న పంటను కాపాడుకోవడానికి తక్షణం టార్పాలిన్ పట్టాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు సిహెచ్ శివరామ కృష్ణ, పోతార్లంక బాజి, గుర్రం వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సంఘటిత పోరుతో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-పంగులూరు

కార్మికులంతా ఐక్యమై సంఘటితంగా పోరు సల్పితే సమస్యలు పరిష్కారం అవుతాయని, సిఐటియు బాపట్ల జిల్లా సహాయ కార్యదర్శి ఎం రామాంజనేయులు అన్నారు. సిఐటియు పంగులూరు మండల మహాసభ ఆదివారం పంగులూరులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రామాంజనేయులు మాట్లాడుతూ, సమస్యలతో సతమతమయ్యే కార్మికులంతా ఐక్యం కావాలని కోరారు. గ్రామాల్లో ఉండే అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అందరూ ఐక్యమై పనిచేయాలని అన్నారు. కార్మికులు ఐక్యం కాకుండా ఉండేందుకు, వారి పోరాటాలను విచ్ఛిన్నం చేసేందుకు పాలక పక్షాలు ప్రయత్నం చేస్తాయని, వాటిని తిప్పికొట్టి కార్మికులంతా ఐక్యం కావాలన్నారు. పంచాయతీ కార్మికులు ఒక్కరోజు


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రామాంజనేయులు

సమ్మె చేస్తే, గ్రామాలు మొత్తం ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందేనని, అధికారులు కార్మిక హక్కులను కాలరాయకుండా, వారి హక్కులను కాపాడాలని అన్నారు. పంగులూరు మండలంలో కార్మికులకు అండగా ప్రజా సంఘాలు ఉన్నాయని, సిఐటియును బలపరుచుకుని ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని రామాంజనేయులు కోరారు. ఈ సభకు పంచాయతీ కార్మికుడు నూతలపాటి బాబురావు అధ్యక్షత వహించగా, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు తదితరులు మాట్లాడారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహాసభ సందర్భంగా పంగులూరు మండల పంచాయతీ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గుడిపాటి మల్లారెడ్డి, అధ్యక్షులుగా సంపెంగల వెంకటరావు, కార్యదర్శిగా నూతల పాటి బాబురావు, సభ్యులుగా దేవరకొండ శ్రీను, పాలపర్తి ఏడుకొండలు, సందిపోగు ఇర్మియా, కట్టా ఇర్మియా, నూతలపాటి డొనేష్, పాటిబండ్ల మత్తయ్య, మట్టకొయ్య సుబ్బారావు, వలేరు సుబ్బయ్యలను ఎన్నుకున్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి

సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ ఖండించాలని, మోడీకి వత్తాసు పలుకుతున్న పార్టీలను నిలదీయాలని సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య తెలిపారు. మోడీని గద్దె దింపండి..దేశాన్ని కాపాడండి అంటూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం బహిరంగ సభ నిర్వహించారు. సభకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేవెండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాలా అంజయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ, అమిత్ షా నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కలిసి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన సాగించడం దుర్మార్గమన్నారు. దేశ సంపదగా ఉన్న బ్యాంకులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లపరం చేస్తుందన్నారు. నిత్యావసర ధరలు రోజుకోరకంగా పెరుగుతు న్నాయన్నారు. యువతకు ఉపాధి చూపలేని



చీమకుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బిజెపి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ వ్యక్తులకు అప్పగిస్తోందన్నారు. విభజన హామీలను అమలు చేయడం లేదని చెప్పారు. విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలను సష్టిస్తుందని, విభజించు, పాలించు చందగా తన పరిపాలన పరిపాటిగా మారిందని విమర్శించారు.ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిధులు తగ్గించి రెండు పూటలా పని చేయాలని నిబంధనలు విధించడం సబబు కాదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశ సంపదను అంబానీ, ఆదాని లాంటి బడా పెట్టుబడిదారులకు దోచి పెడుతూ పేదలపై భారాలు వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, సీనియర్ నాయకుడు చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు కెవి.కృష్ణగౌడ్, సిపిఎం జిల్లా నాయకులు బి. రఘురాం, ఏరియా నాయకులు డికెఎం.రఫి, యర్రగొండ పాలెం కార్యదర్శి టంగుటూరి సత్యనారాయణ పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య తెలిపారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక మతోన్మాద శక్తిగా మారిందన్నారు. .ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేటర్లకు అప్ప జెబుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ విద్యావ్యవస్థలో డార్విన్ సిద్ధాంతాన్ని పక్కన పెట్టి మత సిద్ధాంతాలను బోధిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తరపున పోరాడటమే కమ్యూనిస్టుల పని అని తెలిపారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన నిలిచి, ప్రజల సమస్యపై ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్ని రకాల వస్తువులపై ధరలు పెంచి ప్రజలపై అధిక భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ సిపిఎం, సిపిఐ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **ఒంగోలు కలెక్టరేట్** :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. దేశాన్ని కాపాడు కుందాం మోడీని గద్దె దించుదాం నివాదంతో వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఐదో డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రజా, నిరంకుశ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఓ పక్క ప్రజలపై ధరల భారాల్ని వేస్తున్నారని, ప్రజలు ఉపాధి లేక అల్లాడుతున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ పూర్తిస్థాయిలో పన్నులను రాబట్టుకునే పనిలో ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, సిహెచ్.వెంకటేశ్వరమ్మ, కె.వంశీ, బి.భవన్నారాయణ, పి.రామకష్ణ, కె.శ్యామ్, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు. **దొనకొండ:** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రచార భేరి కార్యక్రమాన్ని సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లా డుతూ బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మోసం



గిద్దలూరులో మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్నా హనుమయ్య, కుందుర్తి అనిల్, కె.కిరణ్, ఎం.అంజిబాబు, బి.శ్రీకాంత్, కె.రామయ్య, కె.ఫ్రాన్సిస్, సంతోష్, ఉదయ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **దర్శి :** మోడీని ఓడిద్దాం.. దేశాన్ని కాపాడుద్దాం.. అనే ప్రచారం నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు, సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు కోరారు. బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడుదారులకు కొమ్ము కాస్తూ అదానీ, అంబానీలకు దేశసంపదను దోచి పెడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ, సిపిఎం ప్రజల పక్షాన పోరాడుతున్నట్లు తెలిపారు. బహిరంగసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పాల్గొనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, పుల్లయ్య, నారాయణమ్మ పాల్గొన్నారు. **చీమకుర్తి :** అన్నదాతల వెన్నువిరుస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఐక్యంగా సాగనంపకపోతే దేశాన్ని కాపాడుకోలేమని సిపిఎం మండల కార్యదర్శి పూసపాటివెంకటరావు తెలిపారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. విద్యుత్,గ్యాస్ ,పెట్రోలు, డీజిల్, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొల్లూరు వెంకటేశ్వర్లు,క్రిష్టిపాటి చిన్నపురెడ్డి,బెజవాడ శ్రీనివాసరావు, పొత్తూరిసురేష్, పులి ఓబులరెడ్డి, క్రిష్టిపాటి బక్కిరెడ్డి, కరీదు వెంకటేశ్వర్లు, వంజా చెన్నయ్య పాల్గొన్నారు.


దొనకొండలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


దర్శిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


ఒంగోలులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


వృద్ధాశ్రమానికి సరుకులు అందజేస్తున్న విద్యార్థులు

ముగిసిన ఎస్ఎస్ఎన్ శిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిబిరం ఆదివారంతో ముగిసింది. చెరువుకొమ్ముపాలెంలో ఈనెల 17 నుంచి 23 వరకూ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా మొక్కలు నాటడం, వ్యర్థాల నిర్వహణ, క్లాత్ బ్యాగ్స్ పంపిణీ, వర్షపు నీటి నిర్వహణ తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఉషోదయ వద్ధాశ్రమంలోని ఆదివారం సరుకులు , బట్టలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్ల కళాశాల ప్రిన్సిపల్ గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు, విద్యార్థులను క్విస్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వాసు బాబు, ఎన్ఎన్ఎస్ కార్యనిర్వహణ అధికారి కె. జయకష్ణ పర్యవేక్షించారు.

టిడిపికి 'పమిడి' రాజీనామా

ప్రజాశక్తి-దర్శి



టిడిపి దర్శి నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్ పార్టీకి, తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పార్టీ జిల్లా అధిష్టానాకి ఆదివారం రాజీనామా లేఖను పంపారు. దర్శి నియోజకవర్గంలో టిడిపి కష్టకాలంలో ఉన్న రమేష్ పార్టీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. అధికార వైసిపి పోటీని తట్టుకొని దర్శి నగరపంచాయతీలో టిడిపి గెలుపు సాధించేలా కృషి చేశారు. దర్శిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల ఇన్‌ఛార్జి బాధ్యతలు నుంచి తప్పుకున్నప్పటికీ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జనసేన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నాదెళ్ల మనోహర్‌ను పమిడి రమేష్ కలిశాడు. దీంతో దర్శి నియోజకవర్గంలో రాజకీయ చర్చకు తావిచ్చింది. పడిమి రమేష్ రాజీనామాపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.


ఆర్ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి

ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

దొనకొండ : స్థానిక వివి.పురంలో ఐటిసి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్‌ను ఎంపిపి ఉషామురళీ, సర్పంచి గ్రేస్‌రత్నకుమారి ఆదివారం ప్రారంభించారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలందరికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్‌ను గ్రామస్తులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ షేక్ గఫార్, ఎంపిటిసి గుంటు అమ్మాజీ అజయ్, వైసిపి నాయకులు జొన్నకూటి సుబ్బారెడ్డి, షేక్‌సలీమ్, రసూల్, వార్డు సభ్యులు బొందల రాజు, భట్టు వెంకటేశ్వర్లు, రామారావు, గురవయ్య, శేఖర్ పాల్గొన్నారు.

టంగుటూరులో హర జ్యువెలర్స్ ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

హర జ్యువెలర్స్‌ను ప్రజలు ఆదరించాలని తమిళనాడు పూర్వ డిజిపి కె.రాధాకష్ణ తెలిపారు. అక్షయ తతీయ సందర్భంగా సింగరాయకొండ రోడ్డులోని కీర్తి మెడికల్స్ పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన హర జ్యువెలర్స్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలతో పాటు అందరికీ అవసరమయ్యే అన్ని రకముల గోల్డ్ ఐటమ్స్ గ్రామీణ ప్రాంతమైన టంగుటూరులో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా నగరాలలో లభించే డిస్కౌంట్ ధరలతో ఏర్పాటైన హర జ్యువెలర్స్ అతి త్వరలోనే మహిళల ఆదరాభిమానాలను చూరగొంటుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అధికారి కురుగుంట్ల సిల్వన్ రాజ్, బులియన్ అండ్ గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ తాతా ప్రసాద్, ఎపి సిపిడిసిఎల్ ఒంగోలు ఎస్ఇ సత్యనారాయణ, శ్రీనివాస హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ కంచర్ల సునీత, హర జ్యువెలర్స్ నిర్వాహకులు హరికష్ణ, సురేంద్ర గుప్తా, చెక్కా కేశవ అజిత్ బాబు, అరవేటి రాంబాబు, పాల్గొన్నారు.


రాధాకృష్ణకు ఆభరణాలు అందజేస్తున్న నిర్వాహకులు

మాజీ ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక పూజలు

హనుమంతునిపాడు : హనుమంతునిపాడు మండలం కూటగుండ్ల పంచాయతీ పరిధిలోని మల్లవరం గ్రామంలో సీతారాముల కల్యాణమహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గాయం తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఉగ్ర

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని ఏరువారిపల్లిలో సచివాలయ, రైతుభరోసా కేంద్రం,విలేజ్ క్లినిక్, భారత్‌నిర్మాణ్ సేవాకేంద్రం నూతన భవనాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి డి. వెంకటయ్య, ఎంపిపి దంతులూరి ప్రకాశం, ఎంపిటిసి రమణరారెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జరుగుమల్లి : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని నందనవనం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్‌బాబు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశోక్‌బాబు అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్‌బాబు సతీమణి శ్రీలక్ష్మి, జరుగుమల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బెల్లం సత్యన్నారయణ, నందనవనం సింగిల్ విండో అధ్యక్షుడు కొమ్మాలపాటి మదన మనోహరరావు, వైసిపి నాయకులు స్వర్ణా హరిబాబు, జెసిఎస్ కన్వీనరు తాటికొండ రామచంద్రరావు, నల్లూరి సురేంద్ర, కసుకుర్తి బద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.



భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బుర్రా



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న అశోక్‌బాబు

నేడు కనిగిరిలో బహిరంగ సభ

కనిగిరి : మార్క్సిస్టు కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ సోమవారం కనిగిరికి వస్తున్నట్లు సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమంలో వెంకట్ పాల్గొనన్నుట్లు కేశవరావు తెలిపారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బిజెపిని సాగనంపుదాం-దేశాన్ని ఆపాడుకుందా అనే నినాదంతో ఈనెల 14 నుంచి 30 వరకూ ప్రచార భేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం 5గంటలకు కనిగిరిలోని క్లబ్ రోడ్డులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో మార్క్సిస్టు కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్, సిపిఐ రాష్ట్ర నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ పాల్గొనున్నట్లు తెలిపారు. సిపిఎం సభ్యులు, సానుభూతిసభ్యులు, సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నిత్యావసరాలు పంపిణీ

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని సన్‌జో సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు, బియ్యం, నిత్యావసర సరుకులు ఆదివారం అందజేశారు. కంభంకు చెందిన విశ్రాంత పిఇటి మహానంది ద్వితీయ వర్ధంతి సందర్భంగా మహానంది శిష్యులు డాక్టర్ తోంట్ల మస్తాన్‌రెడ్డి, తోంట్ల రమణారెడ్డి, బైరెడ్డి రమణారెడ్డి, మల్లెల బొర్రారెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

పొన్నలూరులో ఈదురు గాలులు

పొన్నలూరు : మండల పరిధిలోని నాగిరెడ్డిపాలెం, ముత్రాసుపాలెం, పొన్నలూరు, ఇప్పగుంట, చౌటపాలెం, మాలపాడు గ్రామాల్లోని ఆదివారం సాయంత్రం 3గంటల సమయంలో ఈదుగాలు, మెరుపులతో కూడిన వర్షంతో కూడిన వర్షం కురింది. దీంతో రైతులు కల్లాల్లో ఆరబెట్టుకున్న మిర్చి తడిసింది. వర్షం కారణంగా తడిసిన మిర్చి తాలు కాయలుగా మారే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



పున:ప్రారంభమైన చలివేంద్రం

చలివేంద్రం పున:ప్రారంభం

చీమకుర్తి : రామతీర్థం సమీపంలో జ్యోతి ఎక్స్‌పోర్ట్సు సెంటర్ ఒంగోలు-కర్నూల్‌రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన నిమ్మకాయ చలివేంద్రం ఆదివారం పున:ప్రారంభమైంది. వెలుగు సుబ్బారావు ఏర్పాటు చేసిన నిమ్మకాయ చలివేంద్రాన్ని ఈనెల 19న గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు.ఈ చలివేంద్రం ప్రతి రోజు వేలాదిమంది బాటసారులకు,గ్రానైట్ కూలీలలకు,ప్రయాణీకులకు దాహార్తి తీర్చుతున్న సంగతి పాఠకులకు తెలిసిందే. చలివేంద్రం దగ్ధం కావడం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ప్రజల కోరిక మేరకు చలివేంద్రం నిర్వాహకుడు వెలుగుసుబ్బారావు యుద్ధప్రాతిపదికన చలివేంద్రంకు మరమ్మతులు చేపట్టి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.

కంటి ఆపరేషన్‌కు తరలింపు

కనిగిరి : టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరంలో కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించిన 121 మంది వృద్ధులను మూడవ విడతగా గుంటూరు శంకర నేత్రాలయానికి ప్రత్యేక వాహనాల్లో ఆదివారం తరలించారు. ఆపరేషన్ అనంతరం వారు ఈనెల 25న కనిగిరికి తిరిగిరానున్నట్లు డాక్టర్ ఉగ్ర క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

స్వచ్ఛ మైన తాగు నీటితో ప్రజలు ఆరోగ్యంగా జీవించ వచ్చుని ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కషితో ఐటిసి కంపెనీ ఆర్థిక సహకారంతో మండల పరిధిలోని మల్లవరప్పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎంపిపి ఆదివారం ప్రారంభించారు. మల్లవరప్పాడులో వాటర్ ప్లాంట్‌ను నిర్మించేందుకు కషి చేసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మకు గ్రామ స్తులు కతజ్ఞతలు తెలియ ఎజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాచగర్ల వెంకట్రావు, ఉప సర్పంచి చేవల రామారావు, పంచాయతీ కార్యదర్శి షేక్ జాన్ బాషా, గ్రామ నాయకులు తుమ్మా మస్తాన్ బాబు, గౌతకట్ల వెంకీ, దావులూరి సునీల్, మట్టే అశోక్, వడ్డేవోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి

మంత్రి సురేష్‌ను అరెస్టు చేయాలి : గూడూరి

ప్రజావక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో ఈనెల 21న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై మంత్రి సురేష్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు చంద్రబాబుపై రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. కార్యకర్తలను రెచ్చగొట్టి మంత్రి సురేష్ ఉద్దేశ పూర్వకంగానే చంద్రబాబుపై దాడి చేయించారన్నారు. మంత్రి సురేష్‌ను తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. అనుమతి లేని ప్రదేశంలో సభ నిర్వహించామని పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి కార్యాలయం వద్ద గొడవ జరగకుండా ఉంటే అనుమతి తీసుకున్న సభ దగ్గరికి వెళ్లే వాళ్ళమన్నారు. ప్రజలు కోరారు కాబట్టే చంద్రబాబు ప్రసంగించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, శనగా నారాయణరెడ్డి, మంత్రూ నాయక్, బోడా చెన్న వీరయ్య, వేగినాటి శ్రీనివాస్, మెడలబిమి అచ్యుతరావు, చెవుల అంజయ్య, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, షేక్ మస్తాన్‌వలి, కిశోర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-పిసిపల్లి

పిసిపిల్లి ప్రభుత్వ వైద్య శాల, బస్టాండు సెంటర్, మండల పరిధిలోని బండ పాలెం, రామా పురం, పాలేటి గంగమ్మ వద్ద విశ్రాంత ఉపాధ్యా యులు పాపసాని కిచ్చారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాలు ప్రారం భించారు. ఈ సందర్భంగా పాకిరె మాట్లాడుతూ తనకు వచ్చే పెన్షనుతో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వేసవి నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తాను చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరికెల వెంక టేశ్వర్లు, ముప్పూరి ఏడుకొండలు, నూకతోటి రవీంద్ర, పాలూరి లింగారెడ్డి, సగిలి చెంచిరెడ్డి, లోమడ తిరుపతిరావు పాల్గొన్నారు.



చలివేంద్రాలను ప్రారంభిస్తున్న కిచ్చారెడ్డి

విస్తృతంగా కాకతీయ సేవా సమితి కార్యక్రమాలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కాకతీయ సేవా సమితి కార్యక్రమాలను విస్తృత పరచాలని సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. కాకతీయ సేవా సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు బత్తినేని సుబ్బారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించాఉరు. ఈసమావేశంలో సమితి చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. సేవా సమితి కార్యక్రమాలను విస్తృత పరచాలని సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి తేలపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి గుడిపూడి సుబ్బారావు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నాయకుడు పిచ్చయ్య మృతి

ప్రజాశక్తి- కంభం రూరల్

మండల పరిధిలోని నర్సిరెడ్డిపల్లికి చెందిన యుటిఎఫ్ సీనియర్ నాయకులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు ఆకుల పిచ్చయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న యుటిఎఫ్ జిల్లా బాధ్యులు ఒవి. వీరారెడ్డి, కంభం మండల ప్రధాన కార్యదర్శి కోలా సునీల్, బేస్తవారిపేట ఎంఇఒ జింకా వెంకటేశ్వర్లు తదితరులు పిచ్చయ్య మృతదేహాన్ని సందర్శించిన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యువజన శిక్షణా కేంద్రాన్ని అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గిరిజన యువతలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు గతంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్డులో రూ.3కోట్ల రూపాయలతో గిరిజన యువజన శిక్షణ కేంద్రం ప్రారంభించినట్లు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. గిరిజన యువజన శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించి సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రూ. మూడు కోట్లతో నిర్మించిన గిరిజన యువజన శిక్షణ కేంద్రాన్ని నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. శిక్షణా కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించి కేంద్రాన్ని నిరూపయోగంగా మార్చారని ఆరోపించారు. మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి రాగానే గిరిజన యువజన శిక్షణ కేంద్రంను అభివృద్ధి చేసి గిరిజనులకు వృత్తి నైపుణ్యం కలిగిస్తామని ఆయన తెలిపారు.

విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి మేరుగ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు బౌద్ధ స్థూపం ఎదురుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గేటు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ జాతీయ నాయకుల విగ్రహాలను ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాగార్జున మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్, శ్రీకృష్ణ దేవరాయలు, స్వామి వివేకానంద, గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు వంటి ప్రముఖులను ఆదర్శంగా తీసుకుని భావితరాలు స్ఫూర్తిని పొందే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా విగ్రహాలు నిర్మించినంత బాధ్యతగా అనంతరం వాటిని పట్టించుకోవటం లేదని అన్నారు. నిరంతరం వాటిని పర్యవేక్షిస్తూ కాపాడుకోవాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, ఎంపిపి డివి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, మాజీ జెడ్పిటిసి బండారు కుమారి, ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, కమిటీ సభ్యులు బండారు శ్రీనివాసరావు, శివరాంప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, వంగర చలమయ్య సిద్ధాంతి, ఉమా మహేశ్వరరావు, హేమ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో విగ్రహాలు ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున

దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన మంత్రి సురేష్

టిడిపి బాపట్ల పార్లమెంటు ఎస్‌సి సెల్ అధ్యక్షుడు బేతపూడి సురేష్‌బాబు

ప్రజాశక్తి-పర్చూరు



'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడానికి వైసిపిలోని దళితులను రెచ్చగొట్టి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొందడం కోసం పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ దళితజాతి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని టిడిపి బాపట్ల పార్లమెంటు ఎస్‌సి సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మాదిగలపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్న స్పందించని మంత్రి సురేష్‌బాబు ప్రతిపక్ష నాయకుడు హోదాలో ఎర్రగొండపాలెం వచ్చిన చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, శిరోముండనాలు, హత్యలు మరియు దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా స్పందించని మంత్రి సురేష్‌బాబు దళితులపై ప్రేమ ఒలకబోసినట్లు నటించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సభలకు వస్తున్న ప్రజాదరణను చూసి వైసిపి నాయకుల వెన్నులో వణుకు పుడుతోందని సురేష్‌బాబు ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక దళితులందరూ రోడ్డునపడితే వైసిపిలో ఎమ్మెల్యేలు, మంత్రులుగా ఉండి మాట్లాడపోవడం దౌర్భాగ్యమని అన్నారు. మంత్రి సురేష్‌కు ఇలాంటి వైఖరి తగదని బేతపూడి సురేష్‌బాబు హితవు పలికారు.



మజ్జిగ తాగుతున్న గురుకులం చిన్నారులు

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అయిదో తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ బాలికల తరగతుల ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు జరుగుతున్న క్రమంలో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు వేసవిని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ, మంచినీరు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్ బత్తిన సురేష్ కుమార్ తన దాతృత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలు విజయవంతంగా రాసిన బాలికలకు అభినందనలు తెలిపారు. ప్రవేశ పరీక్షలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పాఠశాలలకు అవసరమైన పరికరాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ సభ్యులకు, అధ్యక్షులకు తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి తమ్మన శ్రీనివాసరావు, విశ్రాంత ఆచార్యులు జాగర్లమూడి శివకుమారి, షేక్ మొహమ్మద్ రఫీ, మంగమూరి సురేష్‌బాబు, చందలూరి కృష్ణ, చప్పిడి వీరయ్య గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు

టిడిపి కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులకు మన టీడీపీ, టెలిగ్రాం బాట్ యాప్‌లపై ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులను ఆదివారం అద్దంకి పట్టణంలోని పోతురాజు గండిలోగల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బాపట్ల పార్లమెంటు ఐటీడీపీ అధ్యక్షుడు మానం శ్రీనివాస్ హాజరయ్యారు, ట్రైనర్లుగా బిట్రా చైతన్య, శాంతికుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ ఇన్‌ఛార్జులు వారి గ్రామాలలో వారికి కేటాయించిన ఇళ్లను బాట్ ద్వారా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా అందరూ చేపట్టాలని, ప్రతి ఒక్క ఓటు చాలా విలువైనదిగా గుర్తించాలని తెలిపారు. వైసిపి నేతలు ఓట్లను ఎలా పడితే అలా చిన్నాభిన్నంగా జాబితాలలో పొందుపరిచారన్నారు. చేరికలు, తొలగింపులు, డబుల్ ఎంట్రీలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బూత్ ఇన్‌ఛార్జులు వార్డులో లేని ఓట్లను, డబుల్ ఎంట్రీలు, మరణించిన వ్యక్తుల ఓట్లను గుర్తించి బూత్ అధికారులకు నివేదికను అందించారు. టిడిపి సానుభూతిపరులై 18 సంవత్సరాలు నిండిన యువతీ/యువకులను గుర్తించి ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరూ గూగుల్ ప్లే స్టోర్‌లో మన టిడిపి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని సామాజిక మాధ్యమాల వేదికగా వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించి టిడిపి అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గంలోని బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులు, అద్దంకి పట్టణ 5మండలాల పార్టీ అధ్యక్షులు మరియు ఐటీడీపీ మండలాల కో-ఆర్డినేటర్లు, పలువురు నేతలు పాల్గొన్నారు.



విద్యార్థినులకు బట్టలు పంపిణీ చేస్తున్న రోటరీక్లబ్ గీతా యంగ్ సైంటిస్ట్

విద్యార్థినులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

రోటరీ క్లబ్ మరియు గీతా యంగ్ సైంటిస్ట్ ఆధ్వర్యంలో చీరాల ప్రసాద్ నగర్‌లోని దొబెరో బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు 100 జతలు పాత, కొత్త కలయికలతో పంజాబీ డ్రెస్సులు (చుడీదార్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ అన్ని వేళలా ముందుందని అన్నారు. అందులో భాగంగా చాలా వసతి గృహాలలో బట్టలు ఇవ్వటానికి 250 జతలు సిద్ధం చేసి ఉంచామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ బాబూరావు, వలివేటి మురళీకృష్ణ, బాల వెంకటేశ్వరరావు, బి హేమంత్ కుమార్, గుర్రం బదిరీ, మద్దు జయప్రసాద్, సుభాషిణి, చీరాల కృష్ణమూర్తి, ఎంవి రామారావు, శివాంజనేయ ప్రసాద్, డివి సురేష్, పోలుదాసు రామకృష్ణ, వార్డెన్ నాగమల్లేశ్వరరి, రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, బాలికలు పాల్గొన్నారు.

తీరంలో పోటెత్తిన జనం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల సూర్యలంక తీరంలో ముస్లిములు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. రంజాన్ మాస ఉపవాస దీక్ష ముగించుకొని, ఈద్ జరుపుకున్న మరుసటి రోజున సముద్ర స్నానం చేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. దాన్ని ఈ ఏడాది కూడా ముస్లిములు కొనసాగించారు. దీంతో తీరం జన సందోహమైంది. లక్షకు పైగా జనులు ఆదివారం తీరానికి వచ్చి స్నానాలాచరించినట్లు అంచనా. ప్రతి ఏటా రంజాన్ పండుగ మరుసటి రోజు వేలాదిమంది ముస్లిములు సూర్యలంక తీరానికి వస్తుంటారు. అనాదిగా ఇదొక సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి ఆదివారం కావడంతో పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది. ఇప్పటికే వేసవికాలం కావడంతో అనేకమంది పర్యాటకులు ఈ ప్రాంతానికి వస్తున్నారు. ముస్లింలతో పాటు, వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు కూడా భారీ ఎత్తున వచ్చారు. ముస్లిములు పండుగ తర్వాత రోజు తప్పనిసరిగా ఏదో ఒక ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి కొండా కోనా, సముద్ర తీరం వంటి ప్రాంతాలకు వెళ్లి ఆహ్లాదకరంగా ఒక రోజు గడుపుతారు. ఈ సందర్భంగా ప్రార్ధనలు చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

కల్వర్టు వద్ద పొంచిఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు ఇరిగేషన్ చెరువు కాలువ కల్వర్టు వద్ద ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు. ఇరిగేషన్ చెరువు కాలువ, గుంటూరు, కర్నూలు రహదారికి దిగువన వెళుతూ, పత్తేపురం, బండివారిపాలెం, సంతమాగులూరు గ్రామాల పొలాలకు సాగునీరు వెళుతోంది. ఈ కల్వర్టుపై సిమెంట్ గోడలు లేకపోవడంతో, ఎదురెదురుగా వచ్చే వాహనాలు రోడ్డు మార్జిన్‌లో ఉన్న కాల్వలో వాహనాలు కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని వాహనదారులు తెలుపుతున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగాయని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి అండర్ పాస్‌లో ఉన్న కల్వర్టుపై సిమెంట్ గోడలు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్: ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన సమయంలో అగ్నికి ఆహుతవడంతో రైతన్న లబోదిబోమంటున్నారు. మండల పరిధిలోని అంబడిపూడి గ్రామంలో సుమారు 20 ఎకరాల మొక్కజొన్న పంట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిన ఘటన జరిగింది. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగల నుంచి నిప్పు రవ్వలు లేచి మొక్కజొన్న పైరుకు అంటుకున్నాయి. ఎండకు పైరు బాగా ఎండి ఉండటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. వెంటనే కొందరు చుట్టుపక్కల ఉన్న కొందరు రైతులు గ్రామస్తులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. గాలులు ఎక్కువగా వీస్తుండటంతో పైరు అగ్నిమాపక సిబ్బంది వచ్చే సమయానికి పూర్తిగా పంట కాలి బూడిదయ్యింది. అగ్నికి ఆహుతి అయిన మొక్కజొన్న పైరు విలువ సుమారు 20 లక్షల వరకు నష్టం ఉంటుంది. పంట నష్టపోయిన రైతులు వివరాలు అర్వపల్లి శ్రీనివాసరావు, గంగవరపు అనీల్, గంగవరపు హనుమంతరావు, హరిబాబు, శేషయ్య, చంద్రమౌళి మరియు కొందరు రైతులకు చెందిన మొక్కజొన్న పంట దగ్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలకు రైతన్న నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు.

అభ్యుదయ సాహిత్యానికి సామాన్యుడే హీరో

డాక్టర్ ఎస్‌వి. సత్యనారాయణ


డాక్టర్ సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్
అభ్యుదయ సాహిత్యానికి సామాన్యుడే కథా నాయకుడు అని ప్రముఖ అభ్యుదయ కవి, సాహిత్య విమర్శకులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం పూర్వాధ్యక్షుడు భీమనాథం హనుమారెడ్డి 82వ జయంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభ్యుదయ సాహిత్యం నాడు- నేడు అనే అంశంపై ప్రసంగించారు. తొలుత ఎర్రన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శనివారం మృతిచెందిన ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి మహామహోపాధ్యాయ రవ్వా శ్రీహరి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం సత్యనారాయణకు భీమనాథం హనుమారెడ్డి స్మారక సాహిత్య పురస్కారం- 2023ను , రూ.10 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి. ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ఎపిప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరు వెంకటేశ్వర్లు, సంతపేట సాయి బాబా మందిరం అధ్యక్షులు అళహరి చెంచలరావు, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఎ. జయప్రకాష్, ఎపి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, ప్రరసం ప్రధాన కార్యదర్శి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండారెడ్డి పాల్గొన్నారు. హనుమాన్‌రెడ్డి ఆత్మీయ పురస్కారాలను ప్రముఖ కవులు డాక్టర్ యు. దేవపాలన, కవెంకటేశ్వర రెడ్డి, శేషయ్య, బీనీడి కష్ణయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, వి. ఝాన్సీదుర్గకు ప్రదానం చేశారు. తొలుత నిర్వహించిన కవి సమ్మేళనంలో దివాకర్ దత్తు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, మూడుమంచు వెంకటేశ్వర్లు, ప్రసాద్, శివప్రసాద్, నరసింహా రావు కెవి. రమణారెడ్డి, రఫీ, రాధాకష్ణ, ఆవుల వెంకటరమణ పాల్గొని కవిత గానం చేశారు.

'రాగిజావ'కు కష్టాలు..

- నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- కుకింగ్ ఏజెన్సీల అవస్థలు



ప్రజాశక్తి-యర్రగొండపాలెం
జిల్లాల్లోని 2371 పాఠశాలలో చదువుతున్న 2,00,642 మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం అమలవుతోంది. ప్రాథమిక పాఠశాలల్లో 79,204 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 29,233, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 92,205 మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద అమలవుతోంది. వారంలో మూడు రోజులు చిక్కీలు పంపిణీ చేయాలి. లేకుంటే ప్రతి విద్యార్థికి 10 గ్రాముల రాగి పిండి, 10 గ్రాముల బెల్లం పొడి కలిపి ఉదయం 9 గంటలకు ఇవ్వాలని మార్గ దర్శకాలు చేశారు. శ్రీసత్యసాయి బాబా సెంట్రల్ ట్రస్టు నుంచి రాగి పిండి, బెల్లం సరఫరా అవుతోంది. నిర్దేశిత సమయానికి ముందుగానే వంట ఏజెన్సీలకు పిండి, బెల్లం ఇచ్చేందుకు బడివేళకు గంట ముందుగానే ఉపాధ్యాయులు పాఠశాలలకు చేరుకోవాలి. జావ తయారై విద్యార్థులు తాగడం పూర్తయ్యే వరకు వారు పర్యవేక్షణ చేయాలి.

నిధులు సరిపోక గగ్గోలు..
ఉప్పు,పప్పుతో పాటు గ్యాస్ ధరలుపెరగడంతో ప్రభుత్వ మెనూ కింద ఇచ్చే నిధులు సరిపోవట్లేదని భోజన నిర్వాహకులు ఎప్పటి నుంచో గగ్గోలు పెడు తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలని వారు కోరుతున్నారు. కొత్తగా రాగిజావ తయారీకి గ్యాస్ అదనపు భారమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జావ కాసేందుకు రోజూ కనీసం గంట ముందు గానే పాఠశాలలకు వస్తున్నారు. 100 మంది విద్యార్థులకు తయారీకి రూ.20 నుంచి రూ.30 మేర గ్యాస్ ఖర్చవుతుందని చెబు తున్నారు. అదే 5,000 పైబడి విద్యార్థులున్న బడుల్లో కార్మికులు కూడా అదనంగా పని చేయాల్సి ఉంటుంది. సరిపడా వంటపాత్రలు లేవు. రోజుకు ఏడు గంటలు బడిలో పనిచేయాల్సి వస్తుందని, వేతనం పెంచాలని భోజన నిర్వాహకులు వేడుకుంటున్నారు.

గ్లాసులు ఏవీ..
రాగిజావ తాగేందుకు ప్రతి విద్యార్థికి గ్లాసు అందజేస్తామని ప్రభుత్వం చెప్పినా టెండర్లు ఖరారు కాలేదు. అవి వచ్చే వరకు ఇళ్ల నుంచి తెచ్చుకోవాలని చెబుతున్నారు. చాలామంది విద్యార్థులు గ్లాసులు తెచ్చుకోవట్లేదు. వారికి పేపర్, ప్లాస్టిక్ గ్లాసులను ఇస్తున్నారు. ఆ ఖర్చు కూడా తామే భరించాల్సి వస్తుందని వంట ఏజెన్సీల బాధ్యులు ఆవేదన చెందుతున్నారు.

పోషకాలు ఘనం ప్రోత్సాహం శూన్యం..
వంట ఏజెన్సీల నిర్వాహకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గత నెల 21 నుంచి పాఠశాలల్లో రాగిజావ పంపిణీ జరుగుతోంది. మంగళ, గురు, శనివారాల్లో పోషకాహారంగా జావ అందిస్తున్నారు. జావ తయారు చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు పైసా కూడా విదల్చట్లేదు. గ్యాస్ ఖర్చుతో పాటు శ్రమ పెరగడంతో వారు ఇబ్బంది పడుతున్నారు. పర్యవేక్షణపరంగా గురువులకు తిప్పలు తప్పట్లేదు. తలా కొంచెం నగదు వేసుకుని తమ శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడంటూ గురువుల్ని వంట ఏజెన్సీల బాధ్యులు వేడుకుంటున్నారు.

పంచాయతీల..

అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరం


పాల ఉత్తత్తిదారుల సహకారం సంఘం భవనం


ఎస్తేరమ్మ, సర్పంచి

ప్రజాశక్తి-జరుగుమల్లి
గ్రామపంచాయతీలలో అనేక సదుపాయాలు ఉన్నప్పటికీ వాటి వినియోగానికి నిధుల లభ్యత ఆటంకంగా మారింది. పంచాయతీ సమితి వ్యవస్థ నుంచి నిన్న మొన్నటి వరకు గ్రామాల్లో మౌలిక వనరుల ఏర్పాటుకు ఆయా పాలకవర్గాలు కషి చేశాయి. తాగునీరు, సాగునీరు, విద్యుత్, రహదారులు, తో పాటు విద్య వైద్యం అందుబాటులోకి తెచ్చారు. వనరుల వినియోగం పంచా యతీలకు పెనుభారమవుతుంది. పంచాయతీ పరిధిలో రోజు వారి కార్యకలాపాలు తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ బిల్లులు లాంటి అవసరాలకు నిధులు సరిపోవడం లేదు. జరుగుమల్లి మండల పరిధిలోని చతుకుపాడు పంచాయతీలో సుమారు 450 కుటుంబాలు ఉన్నాయి. రెండు వేల జనాభాతో 772 హెక్టార్లలో పంచాయతీ విస్తరించి ఉంది.గ్రామంలో ప్రాథమిక పాఠశాల, రక్షిత మంచినీటి పథకం, విద్యుత్, రహదారులు లాంటి వనరులను సమకూర్చడంలో గతంలో సర్పంచిగా పనిచేసిన పోకూరి కొండయ్య పాత్ర కీలకం. స్థానికంగా పాఠశాల ఏర్పాటు, బస్సు షెల్టర్ నిర్మాణం, పంచాయతీ భవన నిర్మాణం, తాగునీటి పథకం లాంటి వనరులు కల్పించడంలో కొండయ్య ముందున్నారు. పంచాయతీ భవనానికి కావాల్సిన స్థలాన్ని గ్రామానికి చెందిన పోకూరి అనంతయ్య సీతమ్మల స్మృత్యర్థం ఆయన పెంపుడు కొడుకు కొండ్రగుంట సుబ్బారావు ఉచితంగా ఇచ్చారు. ఈ గ్రామస్తులు వ్యవసాయం తరువాత పాడిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో 1988-90 ప్రాంతంలో తెలుగు గ్రామీణ క్రాంతి పథం క్రింద పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఏర్పాటు చేశారు. తద్వారా రైతులకు ప్రయోజనం చేకూరింది. గత కొన్ని ఏళ్లుగా ఈ భవనం నిరుపయోగంగా మారింది. ఈ భవనం ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చు . ప్రస్తుతం ఈ భవనం మరమ్మతులకు నిధులు అవసరం.కోవిడ్ అనంతర పరిణామాల దష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా నిరంతరం శానిటేషన్ ప్రక్రియ కొనసాగాలి. వీటి నిర్వహణకు ఎక్కువ నిధులు వెచ్చించాలి. ముఖ్యంగా మైనర్ పంచాయతీలకు సంబంధించి దామాషా ప్రకారం కేటాయించిన నిధులు కార్యాలయ నిర్వహణతో పాటు తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలకే సరిపోతాయని సర్పంచి కోడూరి ఎస్తేరమ్మ తెలిపారు. ఆర్థిక సంఘ నిధులతో అభివద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల అభివద్ధి పనులకు ఆటంకం కలిగినట్లు ఆమె తెలిపారు. మైనర్ పంచాయతీలకు ఆర్థిక సంఘ నిధులతో పాటు ప్రత్యేక నిధులు కేటాయిస్తే పంచా యతీల అభివద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని ఎస్తేరమ్మ పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ

- స్కిల్ హబ్‌ల ద్వారా ఉత్తమ శిక్షణ
- జాబ్ మేళాల ద్వారా 1,014 మందికి ఉద్యోగాల కల్పన
- బాపట్ల జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి గంటా సుధాకర్



ప్రజాశక్తి - బాపట్ల జిల్లా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా విజయ లక్ష్యం.. నైపుణ్య మంత్రం అనే నినాదంతో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి గంటా సుధాకర్ తెలిపారు. శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఆరు స్కిల్ హబ్ కేంద్రాలు, ఒక్క స్కిల్ కాలేజ్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తలెఇపారు. జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.జిల్లా లో నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న శిక్షణ, వారికి కల్పిస్తున్న ఉపాధి అవకాశాల గురించి జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి గంటా సుధాకర్ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు.అవన్నీ ఆయన మాటల్లోనే...

ఆరు స్కిల్ హబ్ కేంద్రాలు, ఒక్క స్కిల్ కాలేజి ఏర్పాటు
స్కిల్ హబ్ కేంద్రాల ద్వారా ఉన్నత చదువులు, డిగ్రీ చదివిన వారితో పాటు ఇంటర్, పదో తరగతి పూర్తి చేసిన యువతకు తగిన శిక్షణ ఇచ్చి వత్తినైపుణ్యాలను పెంచి నిరుద్యోగ యువత కొలువులు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌ఎసి), సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) సంస్థలు నిరుద్యోగ యువతకు తగిన చేయూతనందిస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించి యువతను ప్రయోజకులుగా తీర్చి దిద్దు తున్నాయి. భవిష్యత్తు అవసరాలు, పరిశ్రమల విస్తరణకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధి లభించేలా నిరుద్యోగ యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో స్కిల్ హబ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు నెలల కాల పరిమితి ఉన్న పలు కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. బాపట్లలో స్కిల్ కాలేజ్ , బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వత్తి నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జూనియర్ సాఫ్ట్‌వేర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ హర్డువేం, సిసి టివి ఇన్‌స్టలేషన్, టెలీకాలర్ వాయిస్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, బిజినెస్ కరస్పాండెంట్, బిజినెస్ ఫెసిలిటేటర్, అక్వా కల్చర్ వర్కర్, స్టోర్ అసిస్టెంట్, లైఫ్ సైన్స్ వంటి వాటిపై నిపుణులతో శిక్షణ అందిస్తున్నారు. ఒక్కో కోర్సులో 30 సీట్లు కేటాయించారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన పది, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పీజీ చేసిన వారికి శిక్షణ ఇస్తున్నారు.

1,014 మందికి ఉద్యోగ అవకాశాలు
స్కిల్ హబ్‌లలో నిపుణులు శిక్షణ ఇస్తున్నారు. వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తులు, సబ్జెక్టు నిపుణులు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. ముఖాముఖి, గ్రూపు చర్చలు, ప్రసంగం తదితర అంశాల్లో అభ్యర్థులకు మెలకువలు నేర్పుతారు. శిక్షణ పొందిన వారికి అర్హతల ఆధారంగా ఇప్పటి వరకు జిల్లా

ముఖాముఖి

వ్యాప్తంగా 12 జాబ్ మేళాలు నిర్వహించి 1,014 మంది నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

హెచ్‌సిఎల్ టెక్నాలజీ ద్వారా అవకాశాలు
ఇంటర్‌లో మ్యాథ్స్, బిజినెస్ మ్యాథ్స్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఐటి రంగంలో తమ కెరీర్‌ను ప్రారంభించేందుకు భారతదేశంలో అతిపెద్ద ఐటి కంపెనీలో ఒకటైన హెచ్‌సిఎల్ అవకాశం కల్పిస్తుంది. గతేడాది ఇంటర్మీడియట్ 60 శాతం కంటే ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ ప్రోగ్రాం కి అర్హులు. అర్హులు ముందుగా హెచ్‌సిఎల్ టెక్ బి వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలి. అనంతరం అప్లికేషన్‌లో అభ్యర్థికి సంబంధించిన వివరాలు నమోదు చేసి ఎంపిక ప్రక్రియ మొదలవుతుంది. ఎంపికలో భాగంగా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ చూపిని అభ్యర్థులను ఇంటర్వ్యూ ఎంపిక చేస్తారు. హెచ్‌సిఎల్‌టెక్‌బి శిక్షణ ఏడాదిపాటు ఉంటుంది. శిక్షణా కాలంలో అవసరమైన ఆర్థిక సాయాన్ని అంజదేశారు. శిక్షణ పూర్తి చేసిన వారు ఉద్యోగానికి ఎంపికైతే ఏడాదికి రూ.1.72 లక్షల నుంచి రూ.2.2 లక్షల జీతాన్ని పొందవచ్చు. బిట్స్ పిలాని వారు కూడా ఇంటర్ ఉత్తీర్ణులైన వారి కోసం 2 కోర్సులు అందుబాటులో ఉంచారు. బిఎస్‌సి డిజైనింగ్ అండ్ కంప్యూటింగ్, బిఎస్‌సి ఇంజనీరింగ్ అండ్ సైన్స్. ఈ కోర్సుల కాల పరిమితి 4 సంవత్సరాలు. ఇందులో చేరేందుకు ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్‌లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు అర్హులు. ఈ కోర్సు చేసిన వారు ఎంటెక్ చదివేందుకు అర్హులవుతారు. అదేవిధంగా సత్సారా , ఎమిటి విశ్వవిద్యాలయం వారు కూడా బిసిఎ కోర్సులో శిక్షణ ఇస్తున్నారు.